కూటమి అభ్యర్థుల విజయం

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు మంగళవారం ముగిసింది. మే 13న జరిగిన ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని నోవా ఇంజినీరింగ్ కాలేజీలో నందిగామ నియోజకవర్గ ఓట్లను లెక్కించారు. టీడీపీ అభ్యర్థి తంగిరాల సౌమ్య విజయం సాధించారు. జగ్గయ్యపేట నియోజకవర్గ ఓట్లను నిమ్రా కాలేజీలో లెక్కింపు నిర్వహించగా టీడీపీ అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ గెలుపొందారు.



డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, (వైఎస్సార్ సీపీ)



సామినేని ఉదయ భాను (వైఎస్సార్ సీపీ)



ఎన్నికల అధికారి నుంచి ధ్రువీకరణ పత్రం తీసుకుంటున్న సౌమ్య



ఎన్నికల అధికారి నుంచి ధ్రువీకరణ పత్రం తీసుకుంటున్న శ్రీరాం రాజగోపాల్

నందిగామ: నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యేగా టీడీపీ అభ్యర్థి తంగిరాల సౌమ్య విజయం సాధించారు. నందిగామ నియోజకవర్గానికి సంబంధించిన కౌంటింగ్‌ను ఇబ్రహీంపట్నం సమీపంలోని నోవా ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు కన్నా టీడీపీ అభ్యర్థి తంగిరాల సౌమ్య 27,395 ఓట్ల మెజారిటీ సాధించారు. నియోజకవర్గంలో మొత్తం 2,05,480 ఓట్లు ఉండగా వాటిలో ఈవీఎంల ద్వారా 1,79952 ఓట్లు పోలయ్యాయి. ఇవి కాక పోస్టల్ బ్యాలెట్ ద్వారా 2,039 ఓట్లు పోలయ్యాయి. ఇక మొత్తం కలిపి 1,81,991 ఓట్లు పోలవగా వాటిలో టీడీపీ అభ్యర్థి తంగిరాల సౌమ్య పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1,159 ఓట్లు, ఈవీఎంల ద్వారా 1,01,042 ఓట్లు మొత్తం కలిపి 1,02,201 (56.16) శాతం ఓట్లను సాధించారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావుకు ఈవీఎంల ద్వారా 73,974 ఓట్లు రాగా పోస్టల్ బ్యాలెట్‌ల ద్వారా 832 ఓట్లు వచ్చాయి. మొత్తం కలిపి వైఎస్సార్ సీపీ అభ్యర్థికి 74,806 (41.1) శాతం ఓట్లు లభించాయి. బీఎస్పీ అభ్యర్థి బర్రె ఉదయ్ కిరణ్‌కు 2,148 ఓట్లు లభించాయి. ఇక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందా వజ్రయ్యకు 1,486 ఓట్లు లభించాయి. ఇక నోటాకు సైతం 928 ఓట్లు వచ్చాయి. స్వతంత్ర అభ్యర్థులు ఎవరూ కూడా నోటా ఓట్లను అధిగమించలేకపోయారు.

జగ్గయ్యపేట అర్బన్: సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు మంగళవారం నిర్వహించారు. ఈ పోటీలో టీడీపీ అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ గెలుపొందారు. పోటీలో పాల్గొన్న అభ్యర్థులకు వచ్చిన ఓట్ల వివరాలు..

అభ్యర్థి	పార్టీ	ఈవీఎం ఓట్లు	పోస్టల్ ఓట్లు	మొత్తం	శాతం
కర్నాటి అప్పారావు	కాంగ్రెస్	2516	11	2527	1.36
సామినేని ఉదయభాను	వైఎస్సార్ సీపీ	81510	992	82502	44.38
కొదమల ప్రభుదాసు	బీఎస్పీ	698	4	702	0.38
శ్రీరాం రాజగోపాల్	టీడీపీ	97272	1207	98479	52.98
గుడిసె రాంబాబు	తెలుగు రాజాధికార సమితి	211	0	211	0.11
ఏలపోగు వెంకటేశ్వర్లు	స్వతంత్ర	76	1	77	0.04
కందుల నరసింహారావు	స్వతంత్ర	28	0	28	0.02
చేకూరి గోపీనాథ్	స్వతంత్ర	22	0	22	0.01
జామ ఆనందరావు	స్వతంత్ర	16	1	17	0.01
జొన్నకూటి అహరోను	స్వతంత్ర	33	0	33	0.02
బేరోతుల ప్రకాశరావు	స్వతంత్ర	316	6	322	0.17
మేడేపల్లి ఫ్రాన్సిస్	స్వతంత్ర	45	0	45	0.02
వేల్పుల విజయ్	స్వతంత్ర	149	0	149	0.08
నోటా పైవేవి లేవు		755	18	773	0.42
మొత్తం		183647	2240	185887	

క్లుప్తంగా

సోషల్ మీడియాపై నిఘా ఉంచాం

నందిగామ: సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టే వీడియోలు, మెసేజ్‌లు పెడితే చర్యలు తీసుకుంటామని ఎస్‌హెచ్‌వో హనీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌంటింగ్ పూర్తయిన తర్వాత కూడా ప్రతి ఒక్కరూ సోదర భావంతో ఉండాలన్నారు. ఎవరైనా సోషల్ మీడియా వేదికగా ఉద్దేశపూర్వకంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో సోషల్ మీడియా గ్రూపులపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు.

గ్రామాల్లో రెచ్చకొడుతున్న టీడీపీ కార్యకర్తలు

కంచికచర్ల: నందిగామ నియోజకవర్గంలో తంగిరాల సౌమ్య మంగళవారం ఓట్ల లెక్కింపులో టీడీపీ తరపున ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో కంచికచర్లతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు హల్‌చల్ చేశారు. వైఎస్సార్ సీపీ నాయకుల ఇళ్ల వద్దకు వెళ్లి అనుమతులు లేకుండా బాణ సంచా కాల్చారు. ఈలలు వేస్తూ రెచ్చకొట్టే మాటలు అనటంతో గ్రామాల్లో రెండు పార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణలు తలెత్తాయి. మండలంలోని గండేపల్లి గ్రామానికి చెందిన ఓ వైఎస్సార్ సీపీ కార్యకర్త మార్కపూడి ఏసుపాదం అనే వ్యక్తి తన పార్టీ ఓటమి చెందిందని తీవ్ర మనస్థాపానికి గురై కన్నీటి పర్యంతమయ్యాడు.

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి

వీరులపాడు: శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్ఐ మహాలక్ష్మణుడు కోరారు. మండలంలోని సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాల్లో అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఎస్ఐ మహాలక్ష్మణుడు మంగళవారం పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశామన్నారు. రాజకీయ పార్టీల నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడవద్దని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుచుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

సర్పంచ్ భర్తపై టీడీపీ కార్యకర్తల దాడి



అనుమంచిపల్లి (జగ్గయ్యపేట): నియోజవర్గంలో మంగళవారం వెలువడిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో కూటమి విజయం సాధించడంతో టీడీపీ కార్యకర్తలు పలు గ్రామాల్లో కవ్వింపు చర్యలు పాల్పడ్డారు. మంగళవారం రాత్రి అనుమంచిపల్లి సర్పంచ్ పాతకోటి త్రివేణి భర్త నాయుడుపై దాడికి పాల్పడ్డారు. కూటమి అభ్యర్థి గెలుపొందడంతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి సర్పంచ్ ఇంటి వద్దకు చేరుకొని కవ్వింపు చర్యలు పాల్పడ్డారు. ఇలా చేయటం భావ్యం కాదని నాయుడు చెప్పడంతో అతనిపై దాడి చేసి గాయపరిచారు. విషయం తెలుసుకున్న పోలీసులు వారిని చెదరగొట్టారు.

సీలింగ్ ఫ్యాను వితరణ



తిరువూరు: స్థానిక గ్రేడ్-1 శాఖా గ్రంథాలయానికి జెడ్పీ బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయిని భరతకుమారి మంగళవారం సీలింగ్ ఫ్యాను వితరణగా ఇచ్చారు. గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా గత నెల రోజులుగా విద్యార్థినీ విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలలో గ్రంథాలయాధికారి పద్మావతికి ఫ్యాను బహుకరించారు. విద్యార్థుల అభిరుచికి అనుగుణంగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న గ్రంథాలయాధికారి పద్మావతిని అభినందించారు.

పర్యావరణపై అవగాహన అవసరం



ఆగిరిపల్లి: పర్యావరణపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి పచ్చదనాన్ని రక్షించడానికి విద్యార్థులు ముందుకు రావాలని మండల విద్యా శాఖాధికారులు సర్వేశ్వరరావు, ఆనంద్ కుమార్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని పుష్పలత, ఉపాధ్యాయిని యామిని, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీస్ ఆంక్షలతో కర్ఫ్యూ వాతావరణం



ఇబ్రహీంపట్నంలో పోలీస్ ఆంక్షలతో నిర్మానుష్యంగా మారిన రింగ్ సెంటర్

ఇబ్రహీంపట్నం: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఇబ్రహీంపట్నం, పరిసర గ్రామాల్లో కర్ఫ్యూ వాతావరణం కనిపించింది. జూపూడి నిమ్రా, నోవా కళాశాలల్లో మంగళవారం జరిగిన కౌంటింగ్‌కు పోలీస్ యంత్రాంగం అవాంచనీయ సంఘటనలకు చోటులేకుండా పటిష్ట బందోబస్తులో పాటు ఆంక్షలు విధించారు. రోడ్లపై ప్రజల సంచారం పూర్తిగా నిలిచి పోయింది. ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్, పరిసర గ్రామాల్లో దుకాణాలు సైతం మూయించారు. పాలకేంద్రాలు, మెడికల్ షాపులకు మాత్రమే అనుమతి ఇచ్చారు. 65వ నెంబర్ జాతీయ రహదారి వెంట ప్రతి 200మీటర్లకు పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామంలో పోలీస్‌ల సంచారం ఎక్కువ కావడంతో స్థానికులు రోడ్డుపైకి వచ్చేందుకు సంశయించారు. ఆంక్షలు ఉన్నప్పటికీ కూటవి నేతలు, కార్యకర్తలు గ్రామాల్లో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

నిత్యాన్నదానానికి రూ.50 వేలు విరాళం



దాతలను బాబావారి శేషవస్త్రంతో సత్కరిస్తున్న అర్చకులు

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఆంధ్రా షిర్డీ ముత్యాలంపాడు శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలో నిత్యాన్నదానానికి మంగళవారం సాయంత్రం దాతలు జానపాటి సుధాకర్‌రావు, రమాదేవి దంపతులు రూ. 50,116 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ మందిరంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతృప్తి ఇచ్చిందన్నారు. మందిర అభివృద్ధి సేవల్లో తాము కూడా భాగస్వామి కావాలనే ఉద్దేశంతో విరాళం అందజేస్తున్నట్లు తెలిపారు. మందిర గౌరవాధ్యక్షుడు గౌతంరెడ్డి మాట్లాడుతూ మందిరంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానానికి భక్తులనుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. భక్తులు, దాతల మనోభావాలకు అనుగుణంగా సేవలు అందిస్తున్నామన్నారు. దాతలు జానపాటి సుధాకర్‌రావు, రమా దేవి దంపతులను బాబావారి శేషవస్త్రం, చిత్రపటంతో సత్కరించారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు



ఆంజనేయస్వామివారు

మధురానగర్(విజయవాడసెంట్రల్): ముత్యాలంపాడు శ్రీషిర్డీసాయి బాబా మందిరంలోని శ్రీ ఆంజనేయస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి విశేషంగా అప్పాలు, వడలు నైవేద్యంగా సమర్పించి సిందూరం, ఆకు పూజలు చేసి ప్రత్యేక హారతులు ఇచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

• సంధ్యా సమయాన..



విజయవాడ నగరంలో మంగళవారం సాయంత్రం ఆకాశంలో ఎర్రని కాంతులతో సూర్యుడు ప్రకాశిస్తున్న దృశ్యాన్ని సాక్షి కెమెరా క్లిక్ మనిపించింది. – సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

సుబ్బారాయుడికి అభిషేకాలు

ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్‌లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో స్వామికి మంగళవారం ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఈ అభిషేకాలు చేయించుకునేందుకు జిల్లాలోని నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామివారి పుట్టలో పాలు పోసి అభిషేకాలు చేయించుకుని దర్శించుకున్నారు. పాలపొంగళ్లశాల వద్ద మహిళలు నైవేద్యాలు తయారు చేసి స్వామికి సమర్పించారు. ప్రధాన అర్చకుడు తోలేటి వీరభద్రశర్మ ఆధ్వర్యంలో సుబ్బారాయుడికి 160కి పైగా అభిషేకాలు జరిగాయి. సహాయ కమిషనర్ నేల సంధ్య, సిబ్బంది పర్యవేక్షించారు.

అలరించిన నృత్య ప్రదర్శన



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో మంగళవారం శ్రీనటరాజ నృత్యాలయానికి చెందిన పలువురు నృత్యకారులు ప్రదర్శించిన ఆంధ్ర నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. సాయంత్రం అమ్మవారి పంచహారతుల అనంతరం నృత్యాలయానికి చెందిన ఏ.విజయలక్ష్మి శిష్యబృందం పలు కీర్తనలకు నృత్య ప్రదర్శన ఇచ్చింది. అమ్మవారిని దర్శించుకుని రాజగోపురం వద్దకు చేరుకున్న భక్తులు నృత్యప్రదర్శనను ఎంతో ఆసక్తిగా వీక్షించారు. అనంతరం కళాబృంద సభ్యులకు అమ్మవారి దర్శనం కల్పించిన దేవస్థాన అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు.

పంటకాలువ మరమ్మతులు

మండవల్లి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పంటకాలువ మరమ్మతులు చేపట్టడం ద్వారా రైతులకు ఎంతో వెసులుబాటు కలుగుతుందని ఎంటీపీ ఎస్.నవీన్ అన్నారు. లింగాలలో రూ.64 వేల ఉపాధి నిధులతో పంట బోదె పనులను 47 మంది కూలీలు మంగళవారం చేశారు. నవీన్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా పంట కాలువలు, పంట బోదెలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. దీంతో పొలాలకు పుష్కలంగా నీరు చేరుతుందని తెలిపారు. ఈ కారణంగా రైతులు పుష్కలంగా పంటలు పండించే వీలు కలుగుతుందన్నారు.

అల్లర్లు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు

గన్నవరం: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సెక్షన్ 144 యాక్ట్ 30ను అమలులోకి తీసుకువచ్చారు. గన్నవరంతో పాటు పలు గ్రామాల కూడళ్ల వద్ద పోలీస్ పికెట్లను ఏర్పాటు చేశారు. మెడికల్ షాపులు, పాల బూత్‌లు మినహా మిగిలిన దుకాణాలను మూసివేశారు. దీంతో సాయంత్రం వరకు ఎటువంటి ఘటనలు జరగకుండా నివారించారు. అయితే ఫలితాలు వెలువడినప్పటి నుంచి టీడీపీ నేతలు ర్యాలీలు నిర్వహించడంతో పాటు భారీగా బాణసంచా కాల్చారు. ర్యాలీలపై నిషేదం ఉన్నప్పటికి పోలీసులు మాత్రం అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. దీంతో టీడీపీ నేతలు రోడ్లపై హల్‌చల్ చేశారు.

నందీశ్వరుడికి పంచామృత అభిషేకాలు



నందీశ్వరుడికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): వైశాఖ బహుళ త్రయోదశిని పురస్కరించుకుని పాలప్రాజెక్టు సమీపంలోని విజయదుర్గా రామలింగేశ్వరస్వామి సన్నిధిలో నందీశ్వరుడికి మంగళవారం సాయంత్రం విశేష అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు చింతలపాటి సుబ్రహ్మణ్యశాస్త్రి, పవన్‌కుమార్ శర్మ నందీశ్వరుడికి 11 రకాల ద్రవ్యాలు, పంచామృతాలతో అభిషేకాలు, విశేష అలంకరణ, పూజా కార్యక్రమాలను చేశారు. పలువురు ఉభయదాతలు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం స్వామి వారికి పంచహారతుల సేవ నిర్వహించారు.

నిర్మానుష్యంగా రహదారులు



వెలవెల పోతున్న పట్టణంలోని మెయిన్ బజార్



జగ్గయ్యపేటలో నిర్మానుష్యంగా ఉన్న ప్రధాన రోడ్లు

నందిగామ: కౌంటింగ్ నేపథ్యంలో పట్టణంలోని ప్రధాన వీధుల సైతం మంగళవారం నిర్మానుష్యంగా కనిపించాయి.ఉదయం 8 గంటల నుండి ఎవరికివారు టీవీలకే పరిమితమయ్యారు. ఈ నేపథ్యంలో ప్రధాన వీధులలో సైతం పహారా కాస్తున్న పోలీసులు, అత్యవసర పనిపై బజారుకు వచ్చేవారు మినహా సామాన్య ప్రజలు ఎవ్వరూ వీధులలో కనిపించలేదు.ముఖ్యంగా నియోజకవర్గ ప్రధాన వ్యాపార కూడలి మెయిన్ బజార్ సైతం వెలవెలపోతూ కనిపించింది.

జగ్గయ్యపేట అర్బన్: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ సందర్భంగా మంగళవారం పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లకు తావు లేకుండా ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు ఊరేగింపులు నిర్వహించడం, బాణ సంచాలు కాల్చడం, ర్యాలీలు నిర్వహించరాదని పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. పట్టణంతో పాటు గ్రామాల్లో మైకు ద్వారా పోలీసుల నిబంధనలను ప్రచారం చేశారు. పోలీసు అధికారులు శాంతి భద్రతలపై ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. దానిలో భాగంగా పట్టణంలో 144 సెక్షన్ విధించారు. దీంతో పట్టణంలో జనసంచారం ఎక్కడా కనిపించలేదు. బలుసుపాడు సెంటర్, ముక్త్యాల రోడ్, కోదాడ రోడ్, విజయవాడ రోడ్లు తదితర ప్రధాన రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. విజేతలను ప్రకటింగానే కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. బుధవారం కూడా 144 సెక్షన్ అమలులో ఉంటుందని పోలీసులు తెలిపారు. సీఐ జానకీరామ్ ఆధ్వర్యంలో ఎస్ఐలు సూర్యభగవాన్, పద్మారావు శాంతి భద్రతలను పర్యవేక్షించారు.

విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



పేట గ్రంథాలయంలో పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

జగ్గయ్యపేట అర్బన్: గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాధికారి ఆలేటి ప్రభ తెలిపారు. పట్టణంలోని జిల్లా గ్రేడ్-1 స్థాయి గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ఉత్సాహంగా కొనసాగుతుంది. పలువురు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు పలు అంశాల గురించి బోధిస్తూ వాటికి సంబంధించిన విజ్ఞానం పట్ల అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా 17వ రోజు మంగళవారం విద్యార్థులతో పుస్తక పఠనం చేయించారు. నీతి కథలు చెప్పించారు. దేశ భక్తిగేయాలు ఆలపించారు. అనంతరం ఆటా పాటా కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది శ్యామల, సత్యావతి, రమేష్, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



మైలవరంలో లెమన్ అండ్ స్పూన్ ఆడుతున్న విద్యార్థులు



మైలవరంలో మ్యూజికల్ చైర్స్ క్రీడా పోటీలో పాల్గొన్న విద్యార్థులు

మైలవరం: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.రవికుమార్ తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మైలవరం శాఖా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరంలో మంగళవారం విద్యార్థినీ విద్యార్థులతో కథల పుస్తకాలు చదివించి, కథలు చెప్పించారు. వ్యాయామోపాధ్యాయులు రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఇండోర్, ఔట్‌డోర్ గేమ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని, వాటి గురించి వివరించారు. అనంతరం మ్యూజికల్ చైర్, లెమన్ అండ్ టీ స్పూన్ గేమ్స్ ఆడించారు. కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నాయకుడి ఇంటిపై రాళ్లతో దాడి



టీడీపీ కార్యకర్తలు విసిరిన రాళ్లను చూపిస్తున్న బాధితుడు రామకృష్ణారెడ్డి

చిలుకూరివారిగూడెం(మైలవరం): వైఎస్సార్ సీపీ నాయకుడి ఇంటిపై కొందరు రాళ్లు రువ్విన ఘటన చిలుకూరువారిగూడెంలో ఆదివారం జరిగింది. మైలవరం మండలం పుల్లూరు శివారు చిలుకూరువారిగూడెంలో నివాసం ఉంటున్న పుల్లూరు సొసైటీ అధ్యక్షుడు చిలుకూరి రామకృష్ణారెడ్డి ఇంటిపై టీడీపీకి చెందిన కొంతమంది రాళ్లు రువ్వారు. కౌంటింగ్‌లో టీడీపీకి మెజారిటీ రావడంతో అధికారంలోకి వస్తున్నామన్న నేపథ్యంలో ఈ ఘటన జరిగిందని బాధితుడు చెబుతున్నారు. రామకృష్ణారెడ్డి బయటికి వచ్చి చూడగా టీడీపీ కార్యకర్తలు అక్కడి నుంచి పారిపోయారు. ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరుగలేదు. రాళ్లు విసిరిన వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని బాధితుడు ఫిర్యాదులో కోరారు.

విద్యార్థులకు నీతికథల బోధన



ముదినేపల్లి శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు నీతికథలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు

ముదినేపల్లి రూరల్: స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు మంగళవారం నీతికథలు బోధించారు. స్థానిక ఉపాధ్యాయుడు కుమార్ ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులకు వివిధ పుస్తకాల నుంచి సేకరించిన నీతి కథలను విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. ఇలాంటి నీతి కథలు విద్యార్థులలో మానసిక వికాసానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం లైబ్రేరియన్ ఎం.శ్రీదేవి ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

ఆరుద్రకు ఘన నివాళి

గుడివాడటౌన్: ప్రముఖ కవి, సాహితీవేత్త ఆరుద్ర వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విప్లవ సాహితీ సాహిత్య గీత రచయితగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పేరు ప్రఖ్యాతులు గాంచిన ఆరుద్ర గొప్పదనాన్ని పలువురు వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్‌సీపీ రెడ్డి, సాహితీవేత్తలు మాల్యాద్రి, లంకా సురేంద్ర, రూప, అవిర్నేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సోషల్ మీడియాపై నిఘా ఉంచాం

నందిగామ: సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టే వీడియోలు, మెసేజ్‌లు పెడితే చర్యలు తీసుకుంటామని ఎస్‌హెచ్‌వో హనీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌంటింగ్ పూర్తయిన తర్వాత కూడా ప్రతి ఒక్కరూ సోదర భావంతో ఉండాలన్నారు. ఎవరైనా సోషల్ మీడియా వేదికగా ఉద్దేశపూర్వకంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో సోషల్ మీడియా గ్రూపులపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు.

గ్రామాల్లో రెచ్చకొడుతున్న టీడీపీ కార్యకర్తలు

కంచికచర్ల: నందిగామ నియోజకవర్గంలో తంగిరాల సౌమ్య మంగళవారం ఓట్ల లెక్కింపులో టీడీపీ తరఫున ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో కంచికచర్లతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు హల్‌చల్ చేశారు. వైఎస్సార్ సీపీ నాయకుల ఇళ్ల వద్దకు వెళ్లి అనుమతులు లేకుండా బాణ సంచా కాల్చారు. ఈలలు వేస్తూ రెచ్చగొట్టే మాటలు అనటంతో గ్రామాల్లో రెండు పార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణలు తలెత్తాయి. మండలంలోని గండేపల్లి గ్రామానికి చెందిన ఓ వైఎస్సార్ సీపీ కార్యకర్త మార్కపూడి ఏసుపాదం అనే వ్యక్తి తన పార్టీ ఓటమి చెందిందని తీవ్ర మనస్థాపానికి గురై కన్నీటి పర్యంతమయ్యాడు.

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి


వీరులపాడు: శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్ఐ మహాలక్ష్మణుడు కోరారు. మండలంలోని సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాల్లో అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఎస్ఐ మహాలక్ష్మణుడు మంగళవారం పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశామన్నారు. రాజకీయ పార్టీల నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడవద్దని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుచుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

సర్పంచ్ భర్తపై టీడీపీ కార్యకర్తల దాడి



అనుమంచిపల్లి (జగ్గయ్యపేట): నియోజవర్గంలో మంగళవారం వెలువడిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో కూటమి విజయం సాధించడంతో టీడీపీ కార్యకర్తలు పలు గ్రామాల్లో కవ్వింపు చర్యలు పాల్పడ్డారు. మంగళవారం రాత్రి అనుమంచిపల్లి సర్పంచ్ పాతకోటి త్రివేణి భర్త నాయుడుపై దాడికి పాల్పడ్డారు. కూటమి అభ్యర్థి గెలుపొందడంతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి సర్పంచ్ ఇంటి వద్దకు చేరుకొని కవ్వింపు చర్యలు పాల్పడ్డారు. ఇలా చేయటం భావ్యం కాదని నాయుడు చెప్పడంతో అతనిపై దాడి చేసి గాయపరిచారు. విషయం తెలుసుకున్న పోలీసులు వారిని చెదరగొట్టారు.

సీలింగ్ ఫ్యాను వితరణ



తిరువూరు: స్థానిక గ్రేడ్‌-1 శాఖా గ్రంథాలయానికి జెడ్పీ బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయిని భరతకుమారి మంగళవారం సీలింగ్ ఫ్యాను వితరణగా ఇచ్చారు. గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా గత నెల రోజులుగా విద్యార్థినీ విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలలో గ్రంథాలయాధికారి పద్మావతికి ఫ్యాను బహుకరించారు. విద్యార్థుల అభిరుచికి అనుగుణంగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న గ్రంథాలయాధికారి పద్మావతిని అభినందించారు.

పర్యావరణపై అవగాహన అవసరం



ఆగిరిపల్లి: పర్యావరణపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి పచ్చదనాన్ని రక్షించడానికి విద్యార్థులు ముందుకు రావాలని మండల విద్యా శాఖాధికారులు సర్వేశ్వరరావు, ఆనంద్ కుమార్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని పుష్పలత, ఉపాధ్యాయిని యామిని, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల విజయం

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు మంగళవారం ముగిసింది. మే 13న జరిగిన ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని నోవా ఇంజినీరింగ్ కాలేజీలో నందిగామ నియోజకవర్గ ఓట్లను లెక్కించారు. టీడీపీ అభ్యర్థి తంగిరాల సౌమ్య విజయం సాధించారు. జగ్గయ్యపేట నియోజకవర్గ ఓట్లను నిమ్రా కాలేజీలో లెక్కింపు నిర్వహించగా టీడీపీ అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ గెలుపొందారు.



డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు. (వైఎస్సార్ సీపీ)



సామినేని ఉదయ భాను (వైఎస్సార్ సీపీ)



ఎన్నికల అధికారి నుంచి ధ్రువీకరణ పత్రం తీసుకుంటున్న సౌమ్య



ఎన్నికల అధికారి నుంచి ధ్రువీకరణ పత్రం తీసుకుంటున్న శ్రీరాం రాజగోపాల్

నందిగామ: నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యేగా టీడీపీ అభ్యర్థి తంగిరాల సౌమ్య విజయం సాధించారు. నందిగామ నియోజకవర్గానికి సంబంధించిన కౌంటింగ్‌ను ఇబ్రహీంపట్నం సమీపంలోని నోవా ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు కన్నా టీడీపీ అభ్యర్థి తంగిరాల సౌమ్య 27,395 ఓట్ల మెజారిటీ సాధించారు. నియోజకవర్గంలో మొత్తం 2,05,480 ఓట్లు ఉండగా వాటిలో ఈవీఎంల ద్వారా 1,79952 ఓట్లు పోలయ్యాయి. ఇవి కాక పోస్టల్ బ్యాలెట్ ద్వారా 2,039 ఓట్లు పోలయ్యాయి. ఇక మొత్తం కలిపి 1,81,991 ఓట్లు పోలవగా వాటిలో టీడీపీ అభ్యర్థి తంగిరాల సౌమ్య పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1,159 ఓట్లు, ఈవీఎంల ద్వారా 1,01,042 ఓట్లు మొత్తం కలిపి 1,02,201 (56.16) శాతం ఓట్లను సాధించారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావుకు ఈవీఎంల ద్వారా 73,974 ఓట్లు రాగా పోస్టల్ బ్యాలెట్‌ల ద్వారా 832 ఓట్లు వచ్చాయి. మొత్తం కలిపి వైఎస్సార్ సీపీ అభ్యర్థికి 74,806 (41.1) శాతం ఓట్లు లభించాయి. బీఎస్పీ అభ్యర్థి ఐర్రె ఉదయ్ కిరణ్‌కు 2,148 ఓట్లు లభించాయి. ఇక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందా వజ్రయ్యకు 1,486 ఓట్లు లభించాయి. ఇక నోటాకు సైతం 928 ఓట్లు వచ్చాయి. స్వతంత్ర అభ్యర్థులు ఎవరూ కూడా నోటా ఓట్లను అధిగమించలేకపోయారు.

జగ్గయ్యపేట అర్బన్: సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు మంగళవారం నిర్వహించారు. ఈ పోటీలో టీడీపీ అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ గెలుపొందారు. పోటీలో పాల్గొన్న అభ్యర్థులకు వచ్చిన ఓట్ల వివరాలు..

అభ్యరి	పార్టీ	ఈవీఎం ఓట్లు	పోస్టల్ ఓట్లు	మొత్తం	శాతం
కర్నాటి అప్పారావు	కాంగ్రెస్	2516	11	2527	1.36
సామినేని ఉదయభాను	వైఎస్సార్ సీపీ	81510	992	82502	44.38
కొదమల ప్రభుదాసు	బీఎస్పీ	698	4	702	0.38
శ్రీరాం రాజగోపాల్	టీడీపీ	97272	1207	98479	52.98
గుడిసె రాంబాబు	తెలుగు రాజాధికార సమితి	211	0	211	0.11
ఏలపోగు వెంకటేశ్వర్లు	స్వతంత్ర	76	1	77	0.04
కందుల నరసింహారావు	స్వతంత్ర	28	0	28	0.02
చేకూరి గోపీనాథ్	స్వతంత్ర	22	0	22	0.01
జామ ఆనందరావు	స్వతంత్ర	16	1	17	0.01
జొన్నకూటి అహరోను	స్వతంత్ర	33	0	33	0.02
బేరోతుల ప్రకాశరావు	స్వతంత్ర	316	6	322	0.17
మేదేపల్లి ఫ్రాన్సిస్	స్వతంత్ర	45	0	45	0.02
వేల్పుల విజయ్	స్వతంత్ర	149	0	149	0.08
నోటా పైవేవి లేవు		755	18	773	0.42
మొత్తం		183647	2240	185887	

నిర్మానుష్యంగా రహదారులు



వెలవెల పోతున్న పట్టణంలోని మెయిన్ బజార్



జగ్గయ్యపేటలో నిర్మానుష్యంగా ఉన్న ప్రధాన రోడ్డు

నందిగామ: కౌంటింగ్ నేపథ్యంలో పట్టణంలోని ప్రధాన వీధుల సైతం మంగళవారం నిర్మానుష్యంగా కనిపించాయి.ఉదయం 8 గంటల నుండి ఎవరికివారు టీవీలకే పరిమితమయ్యారు. ఈ నేపథ్యంలో ప్రధాన వీధులలో సైతం పహారా కాస్తున్న పోలీసులు, అత్యవసర పనిపై బజారుకు వచ్చేవారు మినహా సామాన్య ప్రజలు ఎవ్వరూ వీధులలో కనిపించలేదు.ముఖ్యంగా నియోజకవర్గ ప్రధాన వ్యాపార కూడలి మెయిన్ బజార్ సైతం వెలవెలపోతూ కనిపించింది.

జగ్గయ్యపేట అర్బన్: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ సందర్భంగా మంగళవారం పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లకు తావు లేకుండా ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు ఊరేగింపులు నిర్వహించడం, బాణ సంచాలు కాల్చడం, ర్యాలీలు నిర్వహించరాదని పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. పట్టణంతో పాటు గ్రామాల్లో మైకు ద్వారా పోలీసుల నిబంధనలను ప్రచారం చేశారు. పోలీసు అధికారులు శాంతి భద్రతలపై ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. దానిలో భాగంగా పట్టణంలో 144 సెక్షన్ విధించారు. దీంతో పట్టణంలో జనసంచారం ఎక్కడా కనిపించలేదు. బలుసుపాడు సెంటర్, ముక్త్యాల రోడ్, కోదాడ రోడ్, విజయవాడ రోడ్లు తదితర ప్రధాన రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. విజేతలను ప్రకటింగానే కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. బుధవారం కూడా 144 సెక్షన్ అమలులో ఉంటుందని పోలీసులు తెలిపారు. సీఐ జానకీరామ్ ఆధ్వర్యంలో ఎస్ఐలు సూర్యభగవాన్, పద్మారావు శాంతి భద్రతలను పర్యవేక్షించారు.

విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



పేట గ్రంథాలయంలో పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

జగ్గయ్యపేట అర్బన్: గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాధికారి ఆలేటి ప్రభ తెలిపారు. పట్టణంలోని జిల్లా గ్రేడ్‌-1 స్థాయి గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ఉత్సాహంగా కొనసాగుతుంది. పలువురు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు పలు అంశాల గురించి బోధిస్తూ వాటికి సంబంధించిన విజ్ఞానం పట్ల అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా 17వ రోజు మంగళవారం విద్యార్థులతో పుస్తక పఠనం చేయించారు. నీతి కథలు చెప్పించారు. దేశ భక్తిగేయాలు ఆలపించారు. అనంతరం ఆటా పాటా కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది శ్యామల, సత్యావతి, రమేష్, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



మైలవరంలో లెమన్ అండ్ స్పూన్ ఆడుతున్న విద్యార్థులు



మైలవరంలో మ్యూజికల్ చైర్స్ క్రీడా పోటీలో పాల్గొన్న విద్యార్థులు

మైలవరం: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.రవికుమార్ తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మైలవరం శాఖా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరంలో మంగళవారం విద్యార్థినీ విద్యార్థులతో కథల పుస్తకాలు చదివించి, కథలు చెప్పించారు. వ్యాయామోపాధ్యాయులు రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఇండోర్, ఔట్‌డోర్ గేమ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని, వాటి గురించి వివరించారు. అనంతరం మ్యూజికల్ చైర్, లెమన్ అండ్ టీ స్పూన్ గేమ్స్ ఆడించారు. కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ ఆంక్షలతో కర్ఫ్యూ వాతావరణం



ఇబ్రహీంపట్నంలో పోలీస్ ఆంక్షలతో నిర్మానుష్యంగా మారిన రింగ్ సెంటర్

ఇబ్రహీంపట్నం: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఇబ్రహీంపట్నం, పరిసర గ్రామాల్లో కర్ఫ్యూ వాతావరణం కనిపించింది. జూపూడి నిమ్రా, నోవా కళాశాలల్లో మంగళవారం జరిగిన కౌంటింగ్‌కు పోలీస్ యంత్రాంగం అవాంఛనీయ సంఘటనలకు చోటులేకుండా పటిష్ట బందోబస్తులో పాటు ఆంక్షలు విధించారు. రోడ్లపై ప్రజల సంచారం పూర్తిగా నిలిచి పోయింది. ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్, పరిసర గ్రామాల్లో దుకాణాలు సైతం మూయించారు. పాలకేంద్రాలు, మెడికల్ షాపులకు మాత్రమే అనుమతి ఇచ్చారు. 65వ నెంబర్ జాతీయ రహదారి వెంట ప్రతి 200మీటర్లకు పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామంలో పోలీస్‌ల సంచారం ఎక్కువ కావడంతో స్థానికులు రోడ్డుపైకి వచ్చేందుకు సంశయించారు. ఆంక్షలు ఉన్నప్పటికీ కూటమి నేతలు, కార్యకర్తలు గ్రామాల్లో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

నిత్యాన్నదానానికి రూ.50 వేలు విరాళం



దాతలను బాబావారి శేషవస్త్రంతో సత్కరిస్తున్న అర్చకులు

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఆంధ్రా షిర్డీ ముత్యాలంపాడు శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలో నిత్యాన్నదానానికి మంగళవారం సాయంత్రం దాతలు జానపాటి సుధాకర్‌రావు, రమాదేవి దంపతులు రూ. 50,116 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ మందిరంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతృప్తి ఇచ్చిందన్నారు. మందిర అభివృద్ధి సేవల్లో తాము కూడా భాగస్వామి కావాలనే ఉద్దేశంతో విరాళం అందజేస్తున్నట్లు తెలిపారు. మందిర గౌరవాధ్యక్షుడు గౌతంరెడ్డి మాట్లాడుతూ మందిరంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానానికి భక్తులనుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. భక్తులు, దాతల మనోభావాలకు అనుగుణంగా సేవలు అందిస్తున్నామన్నారు. దాతలు జానపాటి సుధాకర్‌రావు, రమా దేవి దంపతులను బాబావారి శేషవస్త్రం, చిత్రపటంతో సత్కరించారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు



ఆంజనేయస్వామివారు

మధురానగర్(విజయవాడసెంట్రల్): ముత్యాలంపాడు శ్రీషిర్డీసాయి బాబా మందిరంలోని శ్రీ ఆంజనేయస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి విశేషంగా అప్పాలు, వడలు నైవేద్యంగా సమర్పించి సిందూరం, ఆకు పూజలు చేసి ప్రత్యేక హారతులు ఇచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

అలరించిన నృత్య ప్రదర్శన



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో మంగళవారం శ్రీనటరాజ నృత్యాలయానికి చెందిన పలువురు నృత్యకారులు ప్రదర్శించిన ఆంధ్ర నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. సాయంత్రం అమ్మవారి పంచహారతుల అనంతరం నృత్యాలయానికి చెందిన ఏ.విజయలక్ష్మి శిష్యబృందం పలు కీర్తనలకు నృత్య ప్రదర్శన ఇచ్చింది. అమ్మవారిని దర్శించుకుని రాజగోపురం వద్దకు చేరుకున్న భక్తులు నృత్యప్రదర్శనను ఎంతో ఆసక్తిగా వీక్షించారు. అనంతరం కళాబృంద సభ్యులకు అమ్మవారి దర్శనం కల్పించిన దేవస్థాన అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు.

పంటకాలువ మరమ్మతులు

మండవల్లి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పంటకాలువ మరమ్మతులు చేపట్టడం ద్వారా రైతులకు ఎంతో వెసులుబాటు కలుగుతుందని ఎంటీపీ ఎస్.నవీన్ అన్నారు. లింగాలలో రూ.64 వేల ఉపాధి నిధులతో పంట బోదె పనులను 47 మంది కూలీలు మంగళవారం చేశారు. నవీన్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా పంట కాలువలు, పంట బోదెలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. దీంతో పొలాలకు పుష్కలంగా నీరు చేరుతుందని తెలిపారు. ఈ కారణంగా రైతులు పుష్కలంగా పంటలు పండించే వీలు కలుగుతుందన్నారు.

అల్లర్లు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు

గన్నవరం: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సెక్షన్ 144 యాక్ట్ 30ను అమలులోకి తీసుకువచ్చారు. గన్నవరంతో పాటు పలు గ్రామాల కూడళ్ల వద్ద పోలీస్ పికెట్లను ఏర్పాటు చేశారు. మెడికల్ షాపులు, పాల బూత్‌లు మినహా మిగిలిన దుకాణాలను మూసివేశారు. దీంతో సాయంత్రం వరకు ఎటువంటి ఘటనలు జరగకుండా నివారించారు. అయితే ఫలితాలు వెలువడినప్పటి నుంచి టీడీపీ నేతలు ర్యాలీలు నిర్వహించడంతో పాటు భారీగా బాణసంచా కాల్చారు. ర్యాలీలపై నిషేధం ఉన్నప్పటికి పోలీసులు మాత్రం అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. దీంతో టీడీపీ నేతలు రోడ్లపై హల్‌చల్ చేశారు.

వైఎస్సార్ సీపీ నాయకుడి ఇంటిపై రాళ్లతో దాడి



టీడీపీ కార్యకర్తలు విసిరిన రాళ్లను చూపిస్తున్న బాధితుడు రామకృష్ణారెడ్డి

చిలుకూరివారిగూడెం(మైలవరం): వైఎస్సార్ సీపీ నాయకుడి ఇంటిపై కొందరు రాళ్లు రువ్విన ఘటన చిలుకూరువారిగూడెంలో ఆదివారం జరిగింది. మైలవరం మండలం పుల్లూరు శివారు చిలుకూరు వారిగూడెంలో నివాసం ఉంటున్న పుల్లూరు సొసైటీ అధ్యక్షుడు చిలుకూరి రామకృష్ణారెడ్డి ఇంటిపై టీడీపీకి చెందిన కొంతమంది రాళ్లు రువ్వారు. కౌంటింగ్‌లో టీడీపీకి మెజారిటీ రావడంతో అధికారంలోకి వస్తున్నామన్న నేపథ్యంలో ఈ ఘటన జరిగిందని బాధితుడు చెబుతున్నారు. రామకృష్ణారెడ్డి బయటికి వచ్చి చూడగా టీడీపీ కార్యకర్తలు అక్కడి నుంచి పారిపోయారు. ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరుగలేదు. రాళ్లు విసిరిన వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని బాధితుడు ఫిర్యాదులో కోరారు.

విద్యార్థులకు నీతికథల బోధన



ముదినేపల్లి శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు నీతికథలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు

ముదినేపల్లి రూరల్: స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు మంగళవారం నీతికథలు బోధించారు. స్థానిక ఉపాధ్యాయుడు కుమార్ ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులకు వివిధ పుస్తకాల నుంచి సేకరించిన నీతి కథలను విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. ఇలాంటి నీతి కథలు విద్యార్థులలో మానసిక వికాసానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం లైబ్రేరియన్ ఎం.శ్రీదేవి ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

ఆరుద్రకు ఘన నివాళి

గుడివాడటౌన్: ప్రముఖ కవి, సాహితీవేత్త ఆరుద్ర వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విప్లవ సాహితీ సాహిత్య గీత రచయితగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పేరు ప్రఖ్యాతులు గాంచిన ఆరుద్ర గొప్పదనాన్ని పలువురు వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్‌సీపీ రెడ్డి, సాహితీవేత్తలు మాల్యాద్రి, లంకా సురేంద్రద, రూప, అవిర్నేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

• సంధ్యా సమయాన..



విజయవాడ నగరంలో మంగళవారం సాయంత్రం ఆకాశంలో ఎర్రని కాంతులతో సూర్యుడు ప్రకాశిస్తున్న దృశ్యాన్ని సాక్షి కెమెరా క్లిక్ మనిపించింది. – సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

సుబ్బారాయుడికి అభిషేకాలు

ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్‌లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో స్వామికి మంగళవారం ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఈ అభిషేకాలు చేయించుకునేందుకు జిల్లాలోని నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామివారి పుట్టలో పాలు పోసి అభిషేకాలు చేయించుకుని దర్శించుకున్నారు. పాలపొంగళ్లశాల వద్ద మహిళలు నైవేద్యాలు తయారు చేసి స్వామికి సమర్పించారు. ప్రధాన అర్చకుడు తోలేటి వీరభద్రశర్మ ఆధ్వర్యంలో సుబ్బారాయుడికి 160కి పైగా అభిషేకాలు జరిగాయి. సహాయ కమిషనర్ నేల సంధ్య, సిబ్బంది పర్యవేక్షించారు.

నందీశ్వరుడికి పంచామృత అభిషేకాలు



నందీశ్వరుడికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): వైశాఖ బహుళ త్రయోదశిని పురస్కరించుకుని పాలప్రాజెక్టు సమీపంలోని విజయదుర్గా రామలింగేశ్వరస్వామి సన్నిధిలో నందీశ్వరుడికి మంగళవారం సాయంత్రం విశేష అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు చింతలపాటి సుబ్రహ్మణ్యశాస్త్రి, పవన్‌కుమార్ శర్మ నందీశ్వరుడికి 11 రకాల ద్రవ్యాలు, పంచామృతాలతో అభిషేకాలు, విశేష అలంకరణ, పూజా కార్యక్రమాలను చేశారు. పలువురు ఉభయదాతలు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం స్వామి వారికి పంచహారతుల సేవ నిర్వహించారు.